

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కల్హేర్, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:**

కల్హేర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. మిగతా 2 లో




# సంగారెడ్డి మెదక్

సోమవారం 28 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09


# మూడు నోటీసులు.. అయినా కదలని అధికార యంత్రాంగం!



- మన్నాన్పల్లి అక్రమ వెంచర్‌పై డిపీఓ జోక్యంపై తీవ్ర ఆరోపణలు
- చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అడ్డంకిగా మారుతున్నారా?
- అనుమతుల్లేని పనులకు అండదండలెవరివి?..
- అక్రమ పనులు ఆపే అధికారం పంచాయతీ కార్యదర్శి లేదా?
- కలెక్టర్ జోక్యానికి స్థానికుల డిమాండ్



**కొండాపూర్**

**ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ శివారులో భారీ స్థాయిలో వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తుండగా, ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## మూడు నోటీసులు.. చర్యలు మాత్రం ఎక్కడ?


మన్నాన్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 36, 37, 40, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 80, 81, 82, 83, 84, 85, 86లో వెంచర్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణ పనులను నిలిపివేయడం లేదా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు.

## వెంచర్ యజమానులతో డిపీఓపై కుమ్మక్కు ఆరోపణలు..

వెంచర్ నిర్వాహకులకు జిల్లా పంచాయతీ అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. మిగతా 2 లో







గ్రామ పంచాయతీ కార్యాలయం : మన్నాన్ పల్లి

నెం: GP/01/2026 తేది: 15/09/2026

నోటీసు

విషయం: గ్రామపంచాయతీ మన్నాన్ పల్లి పరిధిలోగల సర్వేనం 36,37,40,41,42,43,44,47, 48,49, 50,51,52,53,,54,55,80,81,82,83,84,85 and 86 లో అనుమతి లేకుండా నిర్మించిన / నిర్మిస్తున్నప్రహరీగోడ నిర్మాణం నిలుపుదల / తొలగింపు గుర్చి

సందర్భము : 1) సెక్షన్ 113, 114 పంచాయత్ రాజ్ చట్టం 2018
2) G.O.M.S NO 67, 26/02/2002
3) G.O.M.S NO: 168, 07/04/2012
4) పంచాయతి కార్యదర్శి, క్షేత్ర పరిశీలన తేది : 22/08/2026

---@@@---

పై విషయమును అనుసరించి ఆదేశించునది ఏమనగా గ్రామ పంచాయతీ మన్నాన్‌పల్లి గ్రామ పరిధిలో సర్వే నం 36,37,40,41,42,43,44,47,48,49,50,51,52,53,,54,55,80,81,82,83,84,85 & 86 లో గ్రామ పంచాయతీ పూర్వ అనుమతి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయుచున్నారని గ్రామపంచయతి గుర్తించనైనది

2వ నోటీసు అందిన (3) రోజులలో మీ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే అనుమతి పత్రములు, స్థల దస్తావేజులు పంచాయతీ కార్యాలయంలో సమర్పించగలరని తేదీ 09.09.2026 నాడు ఇట్టి నోటీసు జారీచేయనైనది.

అయిననూ, రెండు నోటీసులు గ్రామ పంచాయతీ సుండి జారీ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేనందున నిర్లక్ష్య వైఖరి గా బావించి, 3 వ నోటీసు జారిచేయనైనది. ఈ యొక్క నోటీసు జారీ చేసిన 3 రోజులలో నిర్మాణ పనులు నిలిపివేసి, ప్రహరీ గోడ తొలగించి, గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకు రాగలరని తెలియచేయనైనది.

లేనిచో అనుమతిలేని నిర్మాణంగా భావించి మీ నిర్మాణం పైన చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును. కావున గ్రామ పంచాయతీకి సహకరించగలరు.

పంచాయితీ కార్యదర్శి
గ్రా.పం. మన్నాన్ పల్లి

TO
Congruent Realty LLP Mansanpally
C/O T laxma Reddy (9515157622)

దీని ప్రతులు

1. శ్రీయుత మండల పంచాయితీ అధికారి కొండాపూర్ గారికి సమాచార నిమిత్తం.
2. శ్రీయుత డివిజనల్ పంచాయితీ అధికారి సంగారెడ్డి గారికి సమాచార నిమిత్తం.



ప్రజాజ్యోతి

మూడు నోటీసులు..

మరి చర్యలు ఎప్పుడు?

# - మూడు నోటీసులు..
# అయినా కదలని అధికార యంత్రాంగం!

మొదటిపేజీ తరువాయి









ప్రజాజ్యోతి
21 Sep 2026 - Page 1
మూడు నోటీసులు..
మరి చర్యలు ఎప్పుడు?


ముఖ్యంగా డిపీఓ స్థాయిలో జోక్యం కారణంగానే అక్రమ నిర్మాణాలపై చర్యలు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ ఆరోపణలకు సంబంధించి డిపీఓ అధికారికంగా వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆరోపణల్లో వాస్తవం ఎంత? చర్యలు నిలిచిపోవడానికి పరిపాలనా కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై జిల్లా యంత్రాంగం స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకోవాల్సిన చోట.. అడ్డంకులు ఎందుకు?

అక్రమ నిర్మాణాలపై పంచాయతీ స్థాయిలో చర్యలు తీసుకునే అధికారం, బాధ్యత ఎవరిది? జిల్లా పంచాయతీ అధికారి జోక్యం ఏ మేరకు ఉంటుంది? ఇప్పటికే నోటీసులు జారీ చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోకుండా నిలిపివేయడానికి కారణాలేమిటి? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తేలితే వాటిని తొలగించే వరకు చర్యలు కొనసాగుతాయా? లేక నోటీసులతోనే వ్యవహారం ముగుస్తుందా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


గ్రామ పంచాయతీ కార్యాలయం : మన్సాన్ పల్లి

నెం: GP/01/2026 తేది: 15/09/2026

నోటీసు

విషయం: గ్రామపంచాయతీ మన్సాన్ పల్లి పరిధిలోగల సర్వేనం 36,37,40,41,42,43,44,47, 48,49, 50,51,52,53,,54,55,80,81,82,83,84,85 and 86 లో అనుమతి లేకుండా నిర్మించిన / నిర్మిస్తున్నప్రహరీగోడ నిర్మాణం నిలుపుదల / తొలగింపు గుర్చి

సందర్భము : 1) సెక్షన్ 113, 114 పంచాయత్ రాజ్ చట్టం 2018
2) G.O.M.S NO 67, 26/02/2002
3) G.O.M.S NO: 168, 07/04/2012
4) పంచాయతి కార్యదర్శి, క్షేత్ర పరిశీలన తేది : 22/08/2026

---@@@---

పై విషయమును అనుసరించి ఆదేశించునది ఏమనగా గ్రామ పంచాయతీ మన్సాన్‌పల్లి గ్రామ పరిధిలో సర్వే నం 36,37,40,41,42,43,44,47,48,49,50,51,52,53,,54,55,80,81,82,83,84,85 & 86 లో గ్రామ పంచాయతీ పూర్వ అనుమతి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయుచున్నారని గ్రామపంచయతి గుర్తించనైనది

2వ నోటీసు అందిన (3) రోజులలో మీ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఉన్నట్లయితే అనుమతి పత్రములు, స్థల దస్తావేజులు పంచాయతీ కార్యాలయంలో సమర్పించగలరని తేదీ 09.09.2026 నాడు ఇట్టి నోటీసు జారీచేయనైనది.

అయినను, రెండు నోటీసులు గ్రామ పంచాయతీ నుండి జారీ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేనందున నిర్లక్ష్య వైఖరి గా భావించి, 3 వ నోటీసు జారీచేయనైనది. ఈ యొక్క నోటీసు జారీ చేసిన 3 రోజులలో నిర్మాణ పనులు నిలిపివేసి, ప్రహరీ గోడ తొలగించి, గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకు రాగలరని తెలియచేయనైనది.

లేనిచో అనుమతిలేని నిర్మాణంగా భావించి మీ నిర్మాణం పైన చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును. కావున గ్రామ పంచాయతీకి సహకరించగలరు.

పంచాయతీ కార్యదర్శి
గ్రా.పం. మన్సాన్ పల్లి

TO
Congruent Realty LLP Mansanpally
C/O T laxma Reddy (9515157622)

ఓని ప్రతులు
1. శ్రీయుత మండల పంచాయతీ అధికారి కొండాపూర్ గారికి సమాచార నిమిత్తం.
2. శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి సంగారెడ్డి గారికి సమాచార నిమిత్తం.

### అనుమతులప్పుడు కాలువలు ఓకే.. ఆ తర్వాత మాయం.

వెంచర్ అనుమతుల సమయంలో నాళాలు, కాలువలు, వాగులు తదితర నీటి ప్రవాహ మార్గాలకు సంబంధించిన అంశాలు పరిశీలించినప్పటికీ, పనులు ప్రారంభమైన తర్వాత వాటి పరిస్థితి మారుతోందనే ఆరోపణలు ఉన్నాయి.సహజ నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించారా? కాలువలు, వాగులకు ఆటంకం కలిగేలా నిర్మాణాలు చేపట్టారా? అనే అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

### 100 ఎకరాల్లో చెట్ల తొలగింపు.. అనుమతులు ఉన్నాయా?

వెంచర్ పరిధిలో సుమారు 100 ఎకరాల్లో చెట్ల తొలగింపు జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. చెట్ల తొలగింపునకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? పర్యావరణ, అటవీ నిబంధనలు పాటించారా? అనే అంశాలపై అటవీ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



### కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి

మన్సాన్పల్లి వెంచర్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ, ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులతో సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, నోటీసులు, నిర్మాణాల పరిస్థితి, నీటి ప్రవాహ మార్గాలు, చెట్ల తొలగింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో రికార్డులు పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణల్లో వాస్తవం లేదంటే సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి."మూడు నోటీసులు జారీ చేసినా చర్యలు ఎందుకు లేవు?అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనం వీడేది ఎప్పుడు?". డిపిఓ వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసినా ఎత్తని పరిస్థితి. డిపిఓ కార్యాలయంలో సమయపాలన పాటించాలని ఆరోపణలు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**

---

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి



సర్పంచ్ కోడి గంగారం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, యువ నాయకులు నాగరాజ్, రాజేశ్వర్ గౌడ్, జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య సేవలో శివాజీ యూత్ అంకితభావం..

## - వెల్దుర్తి వినాయక ఉత్సవాల్లో శివాజీ యూత్ ప్రత్యేక ముద్ర..

## - గణనాథుడి భక్తిలో యువత సందడి..

## -15 సంవత్సరాలుగా కొనసాగుతున్న వైభవ సంప్రదాయానికి గ్రామస్తుల ప్రశంసలు..

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో, అంబరాన్నంటే ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. గత 15 సంవత్సరాలుగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ, అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి







సంవత్సరం భక్తిశ్రద్ధలతో, అంకితభావంతో గణనాథుడి ఉత్సవాలను నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్న శివాజీ యూత్ సభ్యుల కృషి అభినందనీయంగా నిలుస్తోంది.వినాయక నవరాత్రుల సందర్భంగా భారీ గణనాథుడిని అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, ఆకట్టుకునే అలంకరణలు, భక్తి గీతాలు, భాజా భజంత్రీల సందడి, డప్పు చప్పుళ్ల నడుమ నిర్వహించే కార్యక్రమాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి. గణనాథుడిని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు సైతం ఆసక్తి చూపుతున్నారు.చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటూ భక్తిభావాన్ని చాటుకుంటున్నారు.ఐక్యతకు ప్రతీకగా.. యువతలో స్ఫూర్తి నింపుతూ,వినాయక ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండాగ్రామ ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయి. శివాజీ యూత్ సభ్యులు సమష్టి కృషితో, పట్టుదలతో, అంకితభావంతో ఉత్సవాల నిర్వహణకు ముందుండటం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం. యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ, భక్తి భావాన్ని చాటుతూ, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతపెంపొందించడం అభినందనీయం.ప్రతి సంవత్సరం ఉత్సవాలను మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు యువత చూపుతున్న ఆసక్తి, ఉత్సాహం గ్రామ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. గణనాథుడి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

### "గణపయ్య లడ్డూకు రూ.80 వేల ధర.. శివాజీ ఉత్సవాల్లో మరో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది"

శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట హోరాహోరీగా సాగింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలం పాటలో లడ్డూకు భారీ ధర పలికింది.చివరకు రూ.80 వేల రూపాయలకు నాలాచెరువు ప్రసాద్ గౌడ్ లడ్డూను వేలం పాటలో కైవసం చేసుకున్నారు. గణనాథుడి ప్రసాదంగా భావించే లడ్డూను సొంతం చేసుకునేందుకు భక్తులు ఆసక్తిగా పాల్గొనడంతో ఉత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది.వినాయక ఉత్సవాల్లో లడ్డూ వేలం పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ మొత్తానికి లడ్డూను కైవసం చేసుకున్న ప్రసాద్ గౌడ్‌కు శివాజీ యూత్ సభ్యులు, భక్తులు అభినందనలు తెలిపారు.

### "నిమజ్జన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ.. భక్తజన సందోహం"

వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించే నిమజ్జన వేడుకలు వెల్దుర్తిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్లు, భక్తి నినాదాలు, రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల మధ్య గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లడం వేడుకలకుమరింత శోభను తీసుకొస్తోంది. భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ గణపతి బప్పా మోరియా అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రతి ఏటా ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు మరపురాని అనుభూతిని అందించేందుకు శివాజీ యూత్ సభ్యులు కృషి చేస్తున్నారు.

### "శివాజీ యూత్ సేవలకు గ్రామ ప్రజల ప్రశంసలు"



గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి విరామం లేకుండా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న శివాజీ యూత్ సభ్యుల కృషిపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతలో ఐక్యత, భక్తి, సేవాభావం కలగలిపి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం ప్రశంసనీయమని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయాలను కాపాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, గ్రామంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడంలో శివాజీ యూత్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడుతున్నారు.భక్తికి రూపం, ఐక్యతకు బలం, యువత ఉత్సాహానికి ప్రతిరూపం.. శివాజీ యూత్ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలు రానున్న సంవత్సరాల్లోనూ మరింత వైభవంగా కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. గణనాథుడి ఆశీస్సులతో వెల్దుర్తి గ్రామం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని శివాజీ యూత్ సభ్యులు ప్రార్థిస్తున్నారు.వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న శివాజీ యూత్ సభ్యులందరికీ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక అభినందనలు.

# దొంతిలో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 27:**

శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో టీమ్ బ్రదర్స్ అసోసియేషన్ భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో,పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగౌడ్, యాదగౌడ్, గూడూరు సర్పంచ్ నరసయ్య,బుద్దుల బిక్షపతి,నిరుడు సుకుమార్, కైఫ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎర్ర సాయి శ్రీ కృతిని సన్మానించిన గ్రాడ్యుయేషన్ అసోసియేషన్

ఎంబీబీఎస్ ఉచిత సీటు (కేటగిరీ–ూ) సాధించిన సదాశివపేట పట్టణానికి చెందిన ఎర్ర సాయిశ్రీకృతిని సదాశివపేట గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన ఎర్ర వీరేందర్ గౌడ్, శివలీల దంపతుల కుమార్తె సాయిశ్రీకృతి ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు విశాల్లాడుతూ.. విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయిశ్రీకృతి వైద్య విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎర్ర పరమాత్మ గౌడ్, రాధాకృష్ణ, రామకృష్ణ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# మూడున్నరేళ్లుగా బోరు మోటార్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం నిరీక్షణ!

## డీడీ కోసం రూ.17 వేల చెల్లింపు.. అయినా కనెక్షన్ రాలేదంటున్న రైతు

## వెంచర్లకు నెల రోజుల్లో పనులు.. రైతు సమస్యకు మాత్రం ఏళ్ల తరబడి జాప్యమా?

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

బోరు మోటార్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ మొత్తాన్ని చెల్లించి మూడున్నరేళ్లు గడిచినా విద్యుత్ కనెక్షన్ రాలేదని మన్నాన్పల్లి గ్రామానికి చెందిన రైతు మందుల గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. తన సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని ఆయన వాపోయారు.




### 2023లోనే రూ.17 వేల చెల్లింపు

రైతు తెలిపిన వివరాల ప్రకారం.. 2023 ఫిబ్రవరి 11న రూ.17 వేల మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా డీడీ కోసం చెల్లించినట్లు తెలిపారు. అయితే ఇంతకాలం గడిచినా బోరు మోటార్‌కు విద్యుత్ కనెక్షన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ అవసరాల కోసం బోరు మోటార్‌పై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ కనెక్షన్ కీలకమైనప్పటికీ, తన విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గోపాల్ ఆరోపించారు.


### వెంచర్లకు వేగం.. రైతుకు జాప్యమా?

వెంచర్లకు సంబంధించిన విద్యుత్ పనులు మాత్రం అధికారులు వేగంగా పూర్తి చేస్తున్నారనే ఆరోపణలను రైతు ప్రస్తావించారు. వెంచర్లకు నెల రోజుల్లోనే పనులు పూర్తవుతున్నప్పుడు, రైతు బోరు మోటార్‌కు విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి ఎందుకు వేచి చూడాల్సి వస్తోందని ప్రశ్నించారు.తన సమస్యపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

### ఈ విషయంపై మండల విద్యుత్ అధికారి స్పందిస్తూ..

ఈ రైతు సమస్య నా దృష్టికి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతోంది. సమస్యను పరిష్కరించాలని లైన్మెన్‌కు తెలిపాను. డీడీ మొత్తాన్ని లైన్మెన్ చెల్లించాడో లేదో పరిశీలించి పూర్తి వివరాలను సోమవారం వెల్లడిస్తాను. నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత లైన్మెన్‌పై తగిన చర్యలు తీసుకుంటాను” అని తెలిపారు.

### డీడీ చెల్లింపు నుంచి కనెక్షన్ వరకు ఏం జరిగింది?




2023లోనే డీడీ కోసం డబ్బులు చెల్లించినట్లు రైతు చెబుతున్న నేపథ్యంలో, ఆ చెల్లింపు రికార్డులు, డీడీ స్థితి, విద్యుత్ కనెక్షన్ ప్రక్రియలో ఎక్కడ జాప్యం జరిగిందనే అంశాలను అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.రైతు డబ్బులు చెల్లించినట్లు రికార్డులు ఉంటే.. ఇంతకాలం విద్యుత్ కనెక్షన్ ఎందుకు మంజూరు కాలేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.“డీడీ కోసం డబ్బులు చెల్లించి మూడున్నరేళ్లు..విద్యుత్ కనెక్షన్ కోసం రైతు నిరీక్షణ ఎప్పటివరకు?”“సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించి, అర్హత ఉన్నట్లయితే రైతుకు విద్యుత్ కనెక్షన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నర్సాపూర్లో రెండు గంటల్లోనే తప్పిపోయిన బాలుడు

## - ఆచూకీ కనుగొని, సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

## - నర్సాపూర్ పోలీసులు

**నర్సాపూర్ 27 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**




పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని ూ×జ కార్యాలయం సమీపంలో బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించడంతో, విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బంది మోహన్, సతీష్ వెంటనే బాలుడిని గుర్తించి నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.బాలుడి సంరక్షణ బాధ్యతలు చేపట్టిన హోంగార్డులు శోభ, కవిత బాలుడికి అవసరమైన ఆహారం అందించి, అతడిని జాగ్రత్తగా చూసుకున్నారు.విషయం తెలుసుకున్న ూఌూ ఏ. రంజిత్ కుమార్ వెంటనే సిబ్బంది మోహన్, సతీష్, కవిత, శోభలతో కలిసి బాలుడు కనిపించిన ప్రాంతానికి వెళ్లి, సుమారు రెండు గంటల పాటు కాలనీలోని ప్రతి ఇంటిలో విచారణ చేపట్టారు.ఈ క్రమంలో బాలుడు ఆర్యన్ (వయస్సు 2 సంవత్సరాలు 9 నెలలు) అని, అతని తల్లిదండ్రులు రామ్ గణేష్‌రాణి దంపతులని, వారు స్వస్థలం ఛత్తీస్‌గఢ్ కాగా ప్రస్తుతం శ్రీరామ్‌నగర్ కాలనీ, నర్సాపూర్ టౌన్లో నివాసం ఉంటున్నారని గుర్తించారు.తగిన ఆధారాలతో తల్లిదండ్రులను నిర్ధారించిన అనంతరం బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.విచారణలో రామ్ గణేష్ ప్రతిరోజూ మేస్త్రీ పనికి వెళ్తుండగా, ఆ సమయంలో బాలుడిని అదే కాలనీలో సుమారు 200 మీటర్ల దూరంలో నివసించే తన అత్త రాం కళీ వద్ద ఉంచి వెళ్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బాలుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తప్పిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు.బాలుడి ఆచూకీని త్వరితగతిన కనుగొని, సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది మోహన్, సతీష్, హోంగార్డులు కవిత, శోభలను ూఌూ ఏ. రంజిత్ కుమార్ అభినందించారు.బాలుడిని క్షేమంగా తమకు అప్పగించినందుకు బాలుడి తల్లిదండ్రులు రామ్ గణేష్‌రాణి దంపతులు నర్సాపూర్ పోలీసులకు ప్రత్యేక కృతజల

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్









**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంగారెడ్డి లోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్ఆర్ఎస్) వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎసిద్ధం. ఉజ్వల్ రెడ్డి

## - జహీరాబాద్‌లో ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ






**జహీరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)**

ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రామిక వర్గం, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఘర్ ధాబా నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీలో తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల నూతన అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ అశ్వత్థామ రెడ్డి తో కలిసి డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాల అనుభవం ఉన్న బొంతు రామ్మోహన్ నేతృత్వంలో జలమండలి ఎన్నికల్లో విజయం సాధించిన రీతిలోనే, రాబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనూస్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జమిలాలోద్దిన్, జావిద్, అరుణ్ కుమార్, నిజాం, ఖదీర్, అతిక్, సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఇమామ్ పటేల్, బర్కత్ మరియు



పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు: ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి

## - జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట.. ఇళ్లు, స్థలాలు, బిల్లులు అందిస్తాం

**కల్హేర్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఇళ్లు మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మూడో మహాసభలు, డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నికల అనంతరం నియోజకవర్గ జర్నలిస్టులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న వారికి మున్సిపల్ అనుమతులు ఇప్పించడంతోపాటు ఇళ్ల బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.ఇంకా ఇళ్ల స్థలాలు పొందని జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలం



అందుబాటులో ఉంటే ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని, అనంతరం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో లేని పరిస్థితిలో జర్నలిస్టులు ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసుకుంటే వారికి కూడా గృహాలు మంజూరు చేయించడంతోపాటు జర్నలిస్టు కాలనీల్లో రోడ్లు, మురుగు కాల్వలు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులు



కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ ఈ. వినోద్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం

- రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పండు.
- ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ లిఫెడరేషన్
- నారాయణఖేడ్ డివిజన్ 3వ మహాసభ





**కల్హేర్ /నారాయణఖేడ్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నారాయణఖేడ్ డివిజన్ 3వ మహాసభను డివిజన్ కార్యదర్శి కైసర్, మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకురావాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు కీలకంగా పనిచేస్తు న్నారని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించాలని, చిన్న, మధ్యతరహా పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా పరిష్కరిం చాలని కోరారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వృత్తి నిర్వహణకు స్వేచ్ఛాయుతమైన, సురక్షిత వాతావరణం కల్పించాలని నాయకులు కోరారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేపట్టే కార్యక్రమాల్లో సభ్యులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యూనియన్ ఆక్టింగ్ అధ్యక్షుడు రామచందర్, ఉపాధ్యక్షులు రఘు, రాజశేఖర్, మేకల కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పండు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిలంకోటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయి నుంచి సంఘాన్ని మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు స్పష్టం చేశారు.

# దౌల్తాబాద్ లోఅక్రమ ఇసుక లారీని సిజ్ చేసిన హత్నూరా పోలీసులు

**హత్నూర 27 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)**

పి.యస్. పరిధిలో డే పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పుడు, సుమారు 02:00 గంటల సమయంలో దౌల్తాబాద్ చౌరస్తా వద్ద ఉండగా ఒక అశోక్ లేలాండ్ టిప్పర్ నెం: ఝా 08 ఖజీ 2466 వాహనం రాగా దానిని ఆపి చెక్ చేయగా అందులో ఇసుక ఉన్నది. ఇట్టి ఇసుక తరలించుటకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించగా, వారి వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు ఇసుక తరలించుటకు లేవు. అట్టి డ్రైవర్ వివరాలు తెలుసుకోగా డ్రైవర్ పేరు షేక్ చాంద్ పాషా, తండ్రి మునీ మియా, వయస్సు 39 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: డ్రైవర్, నివాసం: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా,అని తెలుపుతూ ఇట్టి ఇసుకను ఇస్మాయిల్ ఖాన్ పేట్ నక్క వాగు నుండి తన ఓనర్ ఆదేశాల మేరకు గుమ్మడిదల తీసుకొని వెళ్తున్నట్లు తెలిపాడు. అట్టి టిప్పర్ ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగినది.



# అక్షరాస్యత సాధన దిశగా మహిళల ముందడుగు

- కన్సాన్‌పల్లిలో ఉల్లాస్ పరీక్ష.
- 160 మంది ఎస్‌హెచ్‌జీ మహిళల హాజరు

**అందోల్, సెప్టెంబర్27, (ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా కన్సాన్‌పల్లి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు గ్రామంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన 160 మంది మహిళలు ఉత్సాహంగా హాజరై తమ అక్షరాస్యత సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారు.గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్, డీపీఎం వెంకటేశం, ఏపీఎం దేవేందర్, సీసీ సత్యనారాయణ ఆధ్వర్యంలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా డీపీఎం వెంకటేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ఉల్లాస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువుకు దూరంగా ఉన్న మహిళలు అక్షరాస్యత సాధించి, తమ పేరును గుర్తింపుగా నిలుపుకోవాలనే సంకల్పంతో పరీక్షకు హాజరుకావడం అభినందనీయమన్నారు.అక్షరాస్యత గుర్తింపు పొందేందుకు మహిళలు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మహిళల చొరవతో గ్రామంలో అక్షరాస్యత శాతం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులు దండు విజయ, వరలక్ష్మి, వీఓఏలు కాడెం రేణుక, ఆర్. ఆంజనేయులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# 17 కేంద్రాల్లో 870 మంది ఉల్లాస్ పరీక్ష

**కల్హేర్, సెప్టెంబర్ 27:, ప్రజా జ్యోతి.**

ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్హేర్ మండలంలో నిర్వహించిన ఉల్లాస్ పరీక్షకు 17 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 870 మంది పరీక్ష రాశారు. పరీక్షల నిర్వహణను అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఏపీఎం వంశీకృష్ణ కృష్ణాపూర్ వీఓను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. డీపీఎం మల్లేశం నాగ్ధార్ వీఓను సందర్శించారు. సీసీలు కల్పన, బేబీ, రాములు, సమత తమకు కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో పాల్గొని పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.మండలంలోని వీఓలు సమన్వయంతో పనిచేసి ఉల్లాస్ పరీక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# భక్తి భావంతో ప్రసాద వితరణకు ఆర్థిక సహాయం

- బడా గణపయ్య నిమజ్జన మహోత్సవానికి ఈశ్వర్ ముదిరాజ్ సహకారం

**అందోల్, సెప్టెంబర్27, (ప్రజాజ్యోతి):**

గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బడా గణపయ్య నిమజ్జన మహోత్సవంలో భాగంగా భక్తులకు ప్రసాద వితరణ కోసం పంతులు పాండు ముదిరాజ్ కుమారుడు ఈశ్వర్ ముదిరాజ్ ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఈశ్వరాలయం వద్ద 14 అడుగుల బడా గణపయ్యను ప్రతిష్ఠించి, ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.నిమజ్జన మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు ప్రసాదం అందించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. భక్తి కార్యక్రమాల్లో తనవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా గణపయ్య ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మహదేవ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఈశ్వర్ ముదిరాజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తి భావంతో ప్రసాద వితరణకు సహకరించడం అభినందనీయమని, ఆయన సేవాభావం మరింతమందికి స్ఫూర్తిగా



నిలవాలని ఆకాంక్షించారు. శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఈశ్వర్ ముదిరాజ్ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# స్వచ్ఛతే సంకల్పం.. పరిశుభ్రతే లక్ష్యం

## బొమ్మారెడ్డిగూడెంలో 17వ వారం శ్రమదాన కార్యక్రమం



**అందోల్, సెప్టెంబర్27, (ప్రజాజ్యోతి):**

పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు. చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో ఆదివారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గౌరవ డాక్టర్ సుధాకర్ నాయక్, ఐఆర్ఎస్, ఆదాయపన్ను శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామంలో 17వ వారం శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారం తొలగించారు. విద్యార్థులు తమ పాఠశాల, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ జైపాల్ నాయక్ సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలు కేవలం ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మోహన్‌లాల్, జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ సభ్యుడు మూడ్ శివాజీ, సంతోష్, దీక్ష మహారాజ్, సురేందర్,






జాదావత్ శివాజీ, బాబులాల్, సురేష్, చందు, రమేష్, అవినాష్ గౌతమ్, నేనావత్ సతీష్, జాదావత్ ప్రభు, మూడ్ పాండు, పీఈటీ సోనేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలు





**జహీరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)**

పట్టణ పద్మశాలి సంఘం స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి వర్యులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి మలిదశ ఉద్యమ కారులు ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి.రాములు నేత జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సబండ వర్గాలకు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ నిజాం కాలంలో కొండంత అండగా ఉండేవారు. కొండ లక్ష్మణ్ గారు జననం 27.9.1915 నాడు వెనుక బడిన ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా వంకిడి గ్రామంలోని నిరుపేద కుటుంబమైన కొండపోశెట్టి శ్రీమతి కొండ అక్కమ్మ దంపతు లకు జన్మించిన బాపూజీ ఐదవ సంతానం రెండున్నర సంవత్సరంలో పసి ప్రాయమములో తల్లి మరణించారు. బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇది తండ్రి పోశెట్టి పోస్ట్ మాన్ గా పనిచేసేవారు. విద్యార్థిదశ నుండి నాయకుడిగా వల యోదుడిగా అనేక క్రీడలకు ఆరోగ్యం వహించారు. చేనేత కుటుంబాల కష్టాన్ని నివారించి పద్మశాలి సంక్షేమ సంఘముల నిర్మాణము సహకార సంఘ నిర్మాణాలు చేశారు. ఉద్యమకారుడుగా పేద ప్రజలకు ఉచితంగా వాదించే వకీలుగా ఖ్యాతి పొందారు. శాసనసభ్యుడిగా 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలలో అసిఫాబాద్ నుండి 1957లో నల్ల గొండ జిల్లా చిన్న కొండూరు భువనగిరి నుంచి, 1967, నుండి 1972 ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. 1957 లో ఉప సభాపతిగా 1960లో ఎంసంజీవయ్య గారి మంత్రివర్గంలో ఎక్సైజ్ చేనేత, చిన్న తరహా పరిశ్రమల శాఖల మంత్రిగా కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార మంత్రిగా చేశారు. తొలిదశ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తూ బ్రహ్మా నంద రెడ్డి మంత్రి వర్గము నుండి మంత్రి పదవికి రాజీనామా చేసిన నాయకుడు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1994 నుండి తెలంగాణ పెద్దదిక్కుగా ఉండి పోరాడిన యోధుడు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసినారు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారు జీవితం ఒక తెరిచిన పుస్తకం కొండా లక్ష్మణ్ బాపూజీ 97 సంవత్సరములు జీవించిన వీరి జీవితంలో ఎన్నో పరిణామాలు చూడవచ్చు నిజాం రాజ్యము నుండి ఎదిగిన జాతీయ నాయకుడు మహాత్మా గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, ఎం.ఎన్.రాయ్ వంటి మహా నాయకుల ఒరవడిలో ఎదిగిన మహోన్నత వ్యక్తి, కుటుంబాన్ని జీవితాన్ని ఆస్తులను పదవులను చివరకు రాజకీయ అధికారాన్ని కూడా త్యాగం చేసిన మహాపురుషుడు, ఆత్మగౌరవం కోసం ఎవరికి తలవంచ కుండా జీవించిన వ్యక్తి ఆదర్శ నాయకులు. కొండ లక్ష్మణ్ బాపూజీ గారు 1947లో హైదరాబాద్ రాజ్ మొహల్లాలో పద్మశాలీలకు హాస్టల్ వసతి కల్పించారు. యాదవ ,క్షత్రియ, గంగా పుత్ర, విశ్వకర్మ బీద విద్యార్థుల హాస్టల్ వ్యవస్థాపనకు అండగా నిలిచారు. ఈనాడు అనేక మంది హాస్టల్ వసతి పొందుతున్నారు. అంటే వీరి సహకారం ఎంతో ఉంది. ఆనాడు శ్రీశైలం, తిరుపతి, భద్రాచలం, యాదగిరిగుట్ట, బాసర నిత్యాన్నసత్రాలను ఏర్పాటు చేయడంలో కొండ లక్ష్మణ్ బాపూజీ గారి కృషి ఎంతో ఉంది. నిజాం వ్యతిరేక పోరాటం వెనుక బడిన కులాల ఉద్యమం చేనేత సహకార ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. కార్యవర్గం మొత్తం ఇంత గొప్ప వ్యక్తి పద్మశాలి కులంలో జన్మించి నందుకు స్థానికంగా ఉన్నట్లాంటి పద్మశాలి భవన్ కు పద్మశాలి సంఘం కార్యాలయానికి ఏ దానికి వీలైతే దానికి ఆచార్య కొండ లక్ష్మణ్ పేరును నామకరణం చేయాలని సభా ఏకగ్రీవంగా తీర్మానించినది. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ రమేష్ కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల నర్సింలు అప్పం శ్రీకాంత్ చిప్ప సత్య నారాయణ గద్దె వెంకటేశం తెగడ శ్రీనివాస్ కొబ్బరి లక్ష్మణ్ దోమల పండరి అప్పం రమేష్ గాజుల వెంకట్ సగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - పోడు భూముల సమస్య పరిష్కారానికి హామీ.

## - శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి







**కల్హేర్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:**

కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్, అలీఖాన్‌పల్లి, మీర్ఖాన్‌పేట్ గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.కృష్ణాపూర్ గ్రామంలో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్ధవంతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, గృహాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి**

కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన రైతులు మార్డి శివారులోని సర్వే నంబర్ 115లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు (పట్టాలు) మంజూరు చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పట్టాలు లేకపోవడంతో రైతు భరోసా పొందడంతో పాటు పండించిన ధాన్యాన్ని విక్రయించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

**సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.**

ఈ కార్యక్రమంలో కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ తుకారం, గంగారం సర్పంచ్ కోడి గంగారం, బీబీపేట్ సర్పంచ్ తులసమ్మ సాయిలు, జమలతండా సర్పంచ్ గోవినాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుకారం, దేవదాస్, విట్టల్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# “చావు నోట్లో తల పెట్టయినా తెలంగాణ బానిస బతుకులకు గుర్తింపు తెస్తా!”

- అణిచివేయబడిన జాతి వెలుగాలి..- రేపటి తరం బాగుండాలనే కేసీఆర్ సంకల్పం
- సంకల్పంతోనే తెలంగాణ సాధన
- సినిమాలో కేసీఆర్ పాత్రను ప్రతిబింబించిన సందర్భంగా
- ‘ది ప్యారడైజ్’ మూవీని వీక్షించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, పోరాట పటిమను గుర్తుచేసే విధంగా తెరకెక్కిన చిత్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వీక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమం, ప్రజల ఆకాంక్షలు, అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ప్రతిబింబించే అంశాలు సినిమాలో ఉండటం సందర్భంగా ఆయన తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేశారు.“చావు నోట్లో తల పెట్టయినా తెలంగాణ బానిస బతుకులకు గుర్తింపు తెస్తా” అనే నినాద స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. అణివేయబడిన జాతి వెలుగులోకి రావాలని, రేపటి తరం బాగుండాలనే సంకల్పంతోనే తెలంగాణ సాధన కోసం పోరాటం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం కేవలం ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటం మాత్రమే కాదని, మన స్వరాష్ట్రం, అస్తిత్వం కోసం ఆరాటం, అణిచివేతపై పోరాటం, ప్రజల హక్కుల కోసం సాగిన ఉద్యమం అని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో మారుమోగిన “జై తెలంగాణ” నినాదం ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని మరింత పెంచిందన్నారు.దీర్ఘకాలిక ఉద్యమం అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, ఆంధ్ర పాలకుల పాలనకు స్వస్తి పలికిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను గుర్తుచేస్తూ, సినిమా ద్వారా ఆ కాలం నాటి ఉద్యమ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసే అవకాశం లభించిందన్నారు.తెలంగాణ కోసం జరిగిన పోరాట చరిత్రను, ఉద్యమకారుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని చింత ప్రభాకర్ అన్నారు. సినిమా రూపంలో ఉద్యమ కాలం నాటి భావోద్వేగాలు, పోరాట పటిమను గుర్తుచేయడం అభినందనీయమన్నారు.ఈ మూవీ వీక్షణ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ చింతా గోపాల్ మార్కుట్ వైస్ చెర్మెన్ శ్రీధర్ రెడ్డి నాయకులు కోడూరు రమేష్ విజయ్ కామిల్ ఖాజా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## - రోడ్డు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలి: పోలీసులు

**జహీరాబాద్, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)**





జాదిమల్కాపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సీఐపీ, చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ పాల్గొని గ్రామస్థులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, యూపీఐ మోసాలు, అనుమానాస్పద లింకులు, సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి తీసుకో వాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించవద్దని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి వినియోగం, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండటంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు నడప నివ్వకూడదని తల్లి దండ్రులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించా లని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ఏజాజ్ పటేల్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. సుమారు 100 మంది ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు.

# కిష్టాపూర్‌లో అభివృద్ధి.. కాంగ్రెస్‌తోనే సాధ్యం

## అభివృద్ధికి ఆటంకాలు కల్పించొద్దు: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గైని దేవదాస్

**కల్హేర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

కొన్ని దశాబ్దాలుగా తెలుగుదేశం, టీఆర్ఎస్ పార్టీలకు కంచుకోటగా ఉన్న కిష్టాపూర్ గ్రామంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గైని దేవదాస్ తెలిపారు.గ్రామంలోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. 33 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుకు కొందరు నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.గత టీడీపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో గ్రామం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామానికి అందుతున్నాయని దేవదాస్ పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి ఎవరు ఆటంకాలు సృష్టించకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం వల్ల భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందని, గ్రామ ప్రగతిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.



# లక్కీ డ్రాలో గణపయ్య ప్రసాదం.. ఉపసర్పంచ్‌కు అదృష్టం

- కన్సాన్‌పల్లిలో వినూత్నంగా లడ్డూ వేలం..
- 200 మంది పాల్గొనగా పెంటయ్యకు దక్కిన గణపతి ప్రసాదం

**అందోల్, సెప్టెంబర్27, (ప్రజాజ్యోతి):**

గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా కన్సాన్‌పల్లి హనుమాన్ మందిరం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వినూత్నంగా ‘లక్కీ డ్రా‘ ద్వారా అందజేశారు. సాధారణంగా లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించే సంప్రదాయానికి భిన్నంగా ఈసారి ‘లక్కీ డ్రా‘ చేపట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.లక్కీ డ్రాలో సుమారు 200 మంది ఎంట్రీలు నమోదు చేసుకోగా, చివరకు గ్రామ ఉపసర్పంచ్ పెంటయ్య పేరు రావడంతో గణపతి ప్రసాదం ఆయనకు దక్కింది. దీంతో అక్కడ భక్తుల్లో ఆనందం వ్యక్తమైంది. గణపయ్య ఆశీస్సులతో లక్కీ డ్రాలో తన పేరు రావడం, స్వామివారి ప్రసాదం తనకు లభించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పెంటయ్య తెలిపారు.భక్తుల భాగస్వామ్యంతో లక్కీ డ్రా నిర్వహించడం ద్వారా గణపతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో కొత్త సందడి నెలకొంది. హనుమాన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

